## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు బాధ్యతతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




8 లో

శ్రీ దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 19 | మార్చి | 2024 | పేజీలు : 10






# తడిసి మోపెడే!



అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు ఫోబియా

పోలింగ్ ఇంకా సుమారు 55 రోజులు

కేడర్ సహకారం, వెన్నుపోట్ల పై భయాలు

మే 13 వరకు ప్రచారాన్ని హోరెత్తించవలసిందే

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్ : ఎదురు చూస్తున్న పార్లమెంట్ ఎన్నికలు రానే వచ్చాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేద్దామనుకుంటున్న అధికార , విపక్ష పార్టీల అభ్యర్థులకు ఎంపి ఎన్నికలు భారంగా మారనున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పోటీకి సిద్దమవుతున్న అభ్యర్థులు తమ కళ్ల ముందు మెదలుతున్న ఖర్చుల కొండను తమ వారితో చర్చలు మొదలు పెట్టారు. ఇప్పటికే మిగతా 2లో..



## చెక్ డ్యామ్ లేక ఆయకట్టు రైతులు, గ్రామస్తుల తంటాలు...!

పాడే మోస్తూ నీటిలో నుండి దాటి వెళ్లే ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన వైనం

ఎల్లాయగూడెం గ్రామ శివారు పాటి మీదకు వెళ్లే దారిలో చెక్ డ్యామ్ నిర్మించాలి

గ్రామస్తులు, ఆయకట్టు రైతుల డిమాండ్

2 లో

# పది పరీక్షలు ప్రారంభం





ముందస్తుగా కేంద్రాలకు తరలి వచ్చిన విద్యార్థులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్లు





2 లో

# తడిసి మోపెడే !

మొదటి పేజీ తరువాయి..

మానుకోట నుండి ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులను ప్రకటించారు. వరంగల్ నుండి అధికార పార్టీ అభ్యర్థిపై సస్పెన్షన్ కొనసాగుతుండగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కడి యం కావ్య ప్రకటించగా, బిజేపి నుండి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పేరు దాదాపు ఖరారు అయినట్లు బిజేపి నేతలు పేర్కొంటున్నారు. అయితే తెలంగాణలో మే13వ తేదిన ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 19 నుంచి జూన్ ఒకటో తేది వరకు ఏడు దశల్లో జరుగ నున్న ఎన్నికలు తెలంగాణలో నాలుగో దశలో మే 13వ తేది న నిర్వహించనున్నారు. దీంతో ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి సుమారు 55 రోజుల పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం చేయవలసి ఉంటుంది. వివిధ పార్టీల నుంచి పోటీ చేసే ఎంపి అభ్యర్థులు కూడా ఓటరు మహాశయులను ఆకట్టుకొనేందుకు సుమారు 55 రోజుల పాటు ఎంతో కష్టపడాలి. ఖర్చు లు భరించాలి.అన్ని వర్గాలనుఆకట్టుకొనేవిధంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ప్రధాన పార్టీలు బహిరంగ సభలు,సమావేశాలు రోడ్ షోలు నిర్వహించవలసి ఉంటుంది. మే నెల రెండో వారం వరకు ఈ ప్రచారాన్ని మరింత వేగంగా ఉధృతంగా కొనసాగించాలి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికలు ఆర్థికంగా భారంగా మారనున్నట్లు వివిధ పార్టీల కు చెందిన నాయకులు అభిప్రాయ ప్రస్తుతం 56 రోజుల కు పైగా ఈ ప్రచారాన్ని కొనసాగించేందుకు పార్టీలు ఒకే ప్రాంతంలోఒకటి నాలుగు సార్లు పర్యటించవలసిన పరిస్థితి నెలకొంది. నామినేషన్ , ప్రచారం, పోలింగ్ ఇవన్నీ ఒక ఎత్తయితే దానికి ముందు ఎన్నికల వాతావరణం రావడంతో ఇటు కేడర్ ను, అటు ప్రజలను ఆకట్టుకునేందుకు నేతలు డబ్బులు కుమ్మ రించాల్సిన పరిస్థితి. ఓటర్ల ను మొదలుకొని కార్యకర్తలు, నాయకుల వరకు మర్యాదలు చేయాల్సి ఉంటుంది.

**ప్రచారానికి ....**ఇప్పుడు ప్రచార సరళి మారింది. గతంలోలా కరపత్రాలు, పోస్టర్లు, గోడ రాతలు మాత్రమే సరిపోవనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అసలే సోషల్ మీడియా కాలం. అనుకూల ప్రచారం బాగా వైరల్ అయ్యేలా చూసుకోవాలి. అదేవిధంగాప్రతి అన్ని రకాల ఓటర్లు ఉంటారు. మహిళలు, వృద్దులు , యువత , ఉద్యోగులు , నిరుద్యోగులు, దివ్యాంగులు, వితంతువులు ఇలా అన్ని రకాల వారిని ఆకట్టకోవాల్సిన బాధ్యత పోటీ చేసే అభ్యర్థులపై ఉంటుంది. ఇందుకు అధికార పార్టీ నుంచి ప్రతి పక్ష నాయకుల వరకు ఎవరూ అతీతులు కారు. దీంతో ఇకపై నియోజకవర్గాలలో జరిగే ప్రతి పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. చావు, పుట్టిక , పుట్టిన రోజు, పెళ్లి రోజు, సారీ పంక్షన్ , సంతాప సభ , సన్మానాలు , కుల సంఘాల సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలు, ఉద్యోగ విరమణ నుంచి గృహ ప్రవేశాల వరకు ప్రతి సందర్భానాకి నాయకులు, కార్యకర్త సూచనల మేరకు వెళ్లాల్సిందే.

**హోరెత్తించ వలసిందే....** ఓటర్లను ఆకట్టుకొవడానికి ప్రచారం హోరెత్తించ వలసిందేనని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ప్రచా రానికి తరలి వచ్చే పార్టీ కార్యకర్తలు , నాయకులకు , ప్రచారానికి తరలి వచ్చే శ్రేణులకు విందులు, రవాణా సదుపాయాలు వంటివి భరించవలసి ఉంటుంది. ప్రచార సామాగ్రిని సమకూర్చుకోవడం కూడా ఆర్థికంగా భారం కానుంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఎన్నికలు జరిగే నాటికి నెల రోజుల వ్యవధి ఉంటే ఆర్థికంగా కొంత తక్కువ భారం పడేది. అందుకు ఏప్రిల్ ఎంతో అనుకూలం . కాని మే 13 న ఎన్నికలు నిర్వహించడం వల్ల అప్పటి వరకు ఎన్నికల ఖర్చుతో పాటు ప్రచారం చేయడం కూడా భారంగానే ఉంటుందని ప్రధాన పార్టీలకు చెందిన పలువురు పేర్కొంటున్నారు.

## చెక్ డ్యామ్ లేక ఆయకట్టు రైతులు, గ్రామస్తుల తంటాలు...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెక్ డ్యామ్ లేకపోవడంతో మండలంలోని ఎల్లాయగూడెం గ్రామస్తులు, ఆయకట్టు రైతులు అనేక తంటాలు పడుతున్నారు. ఎల్లాయగూడెం గ్రామంలోని ఊర చెరువు శివారులో పాటి మీదకు వెళ్లే రహదారిలో చెక్ డ్యామ్ లేకపోవడంతో తరుచూ ప్రవహిస్తున్న నీటిలో నుండి దాటి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయకట్టు రైతులు, గ్రామస్తులు నల్ల రవి, మంచోజు రాజలింగయ్య, నాగరబోయిన రామస్వామి, మంచోజు బ్రహ్మచారి, చిప్ప లక్ష్మణ్, తదితరులు కోరుతున్నారు. పాటి మీదకు వెళ్లే రహదారి పైన సుమారు 200 ఎకరాల వరకు ఆయకట్టు సాగవుతుంది. ఈ ఆయకట్టు కింద పంటలు సాగు చేసుకోవడానికి గ్రామంలోని రైతులు, గ్రామస్తులు పిండి బస్తాలు తీసుకువెళ్లాలన్నా, పండిన పంట ఉత్పత్తులను తీసుకురావాలన్న కూలీలను తీసుకువెళ్లాలన్నా ఎస్సారెస్పీ కాలువ, వరద కాలువల ద్వారా వచ్చే నీటిలో నుండి దాటి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన మంచోజు సోక్కమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె దహన సంస్కారాలు నిర్వహించడానికి గ్రామస్తులు, బంధువులు పాడే మోస్తూ నీటిలో నుండి దాటడానికి అనేక తంటాలు పడాల్సి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. పాడే మోస్తూ నీటిలో నుండి దాటుకుంటూ వెళ్లిన ఫోటోలు, వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో సైతం చక్కర్లు కొట్టాయి. పాటి మీదకు వెళ్లే రహదారిలో చెక్ డ్యామ్ నిర్మించాలని సంబంధిత అధికారులకు, గత ప్రభుత్వ పాలకులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చెక్ డ్యామ్ ను మంజూరు చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించి ఇబ్బందులు పడకుండా చూడాలని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, పలువురు కోరుతున్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు నిర్దేశించిన సమ యం కంటే ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులతో పాటు తల్లి దండ్రులు కూడా రావడంతో కేంద్రాల వద్ద సందడి నెలకొంది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు....

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవాం ప్రారంభం కాగా పలు పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు సందర్శించి పరిశీలించారు. హనుమకొండలోని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల, ఫైన్ స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి అక్కడ ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, ప్రభుత్వ గరల్స్ హై స్కూల్‌లో పదవ తరగతి వార్షిక పరీక్ష ల సరళిని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ పరిశీలించారు. వరంగల్ నగరంలోని శంభుని పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. అ దేవిధంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి పేపర్ కౌంటింగ్ , సంబంధిత వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు...!



### మొదటిరోజు ప్రశాంతంగా పరీక్షలు రాసిన విద్యార్థులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తెలుగు పరీక్షను పదవ తరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల పరీక్షా కేంద్రంలో 129 మంది 3విద్యార్థులకు గాను 129 మంది విద్యార్థులు, అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 240 మంది విద్యార్థులకు గాను 240 మంది విద్యార్థులు మొత్తం 369 మంది విద్యార్థులు హాజరై తెలుగు పరీక్షను





రాసినట్లు మండల విద్యాశాఖ అధికారిని రత్నమాల తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి విద్యార్థులను పంపించే ముందు డివోలు చంద్రమౌళి, వెంకట్రాం నరసయ్య, సిఎస్ లు ప్రసన్నలక్ష్మి, పాపమ్మలు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాకే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ 144 సెక్షన్ ను అమలు చేస్తూ బయట వ్యక్తులు లోపలికి రాకుండా తగిన చర్యలు చేపట్టారు.

# శ్రీ నాగులమ్మ తల్లికి సుంకు పండగ

### 26 నుండి ప్రత్యేక పూజలు

### జాతర కరపత్రాలను విడుదల చేసిన ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ





ఏటూరునాగారం, మార్చి 18 (మేజర్ న్యూస్ సూర్య): నాగులమ్మ తల్లికి అత్యంత వైభవంగా శంకు పండగ నిర్వహిస్తున్నట్టు శ్రీ నాగులమ్మ ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ సూర్య ప్రతినిధికి వివరించారు జిల్లావ్యాప్తంగా ఎన్నో జాతరలు నిర్వహిస్తుండగా మంగపేట మండలంలోని నాగులమ్మ జాతరసైతం అత్యంత ప్రతిష్టాత్మకంగా వైభవంగా భక్తులు నిర్వహిస్తారు జిల్లా నుండి కాకుండా పలు రాష్ట్రాల నుండి సైతం పెద్ద సంఖ్యలో ఈ జాతరకు భక్తులు తరలివస్తారు. ఇందులో భాగంగా ఏటూరునాగారం డివిజన్ పరిధి లోని మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో సోమవారం నాడు శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారులు, వడ్డెలు సమావేశం ఏర్పాటు చేసి, శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ (మినీ జాతర) తేదిలను ప్రకటించి జాతర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ మాట్లాడుతూ అమ్మవారి సుంకు పండగ ను మార్చి 26 నుండి మార్చి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 26 మంగళవారం రోజున మండె మెలుగుట, 27 బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 28 గురువారం రోజున సుంకు పండగ నిర్వహించడం జరుగుతుందని, ఈ పూజా కార్యక్రమంలో భాగంగా గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవిత్ర స్నానాలు చేయడం జరుగుతుం దని, ఇదే రోజు గురువారం రాత్రి అమ్మవారికి సంబంధించిన యేల్పుల యొక్క డాలు గుడ్డ కు ఆదివాసీ సాంప్రదాయ బద్దంగా పూజారులతో పూజలు నిర్వహించి, ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాలతో ప్రదర్శించడం జరుగుతుందని, 29 శుక్రవారం నాడు అమ్మవారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించడం జరిగుతుందని తెలిపారు. భక్తులు ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, నవీన్, ముయబోయిన శివ, సోడి శ్రీను, వడ్డెలు మడకం లక్ష్మయ్య, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, ఈసం సమ్మక్క, చౌలం భవాని, మడకం సుప్రజ, కుర్సం వీరమ్మ, పోలిశెట్టి పావని, స్వరూప,కారం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





# అన్ని వర్గాల సంక్షేమ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



## ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్

గోవిందరావుపేట, మార్చి 18 (మేజర్ న్యూస్ సూర్య) : దేశంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మాజీ ఎంపీ ప్రస్తుత మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని ప్రస్తుతం ములుగు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటు అందించానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దేశంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుందని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్ర, కేంద్రాల్లో ఒకే ప్రభుత్వం ఉంటే నిధుల సమస్య ఉండదని, నియోజకవర్గాలు సస్యశ్యామలంగా మారతాయని అన్నారు. పోడు భూములకు పట్టాలు, రేయాన్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, సింగరేణి బొగ్గు గనుల ఏర్పాటులో కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం నాయక్, జెట్టి సోమయ్య, తెల్ల హరిప్రసాద్, పడిదల సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, దాసరి సుధాకర్, చందా జ్యోతి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ గౌడ్, చాపల నరేందర్ రెడ్డి, చింత క్రాంతి, వేల్పుగొండ ప్రకాష్, పెండెం శ్రీకాంత్, తదితరులతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎంపీఓపై దాడి చేసిన ఎంపీపీపై కఠిన చర్యలు తీసుకోవాలి

### నల్ల బ్యాడ్జీలు ధరించి పంచాయతీ ఉద్యోగుల నిరసన


గోవిందరావుపేట, మార్చి 18 (మేజర్ న్యూస్ సూర్య): నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపీఓ పై ఎంపీపీ దాడి చేయడం దారుణమని, సదరు దాడి చేసిన ఎంపీపీ పై కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారీ, జవహర్ రెడ్డి, ఎంపిఓ సాజీదా బేగం, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన డి..ఎస్..పి. వి .సురేష్



తొర్రూర్ మార్చ్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తోరూర్ మండలం లోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలను తెలుసు కున్న తొర్రూర్ డి.ఎస్పి..వి. సురేష్.. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేసినారు. స్థానిక (ఎస్టి, పాల్స్) స్కూల్ పరీక్షా కేంద్రం ను సందర్శించే సమయం లో స్కూల్ లోపటికి పోయే క్రమంలో తన సెల్ పాన్ సిబ్బంది కిచ్చి తనిఖీ కి వెళ్లారు. సిబ్బంది విద్యార్థులు ఎవరైనా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ ను తీసుకె ళ్ళవద్దని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలొ ప్రశాంతంగా జరగాలని, అధికారులను కోరారు.. బందొ బస్తులో భాగంగా, ఎస్సు. జగదీష్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 18 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఎఫ్ డిఓ ఎన్ జోగేందర్ లు సోమవారం తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు యూనిట్ అధ్యక్షులు చిర్ర శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దీప్ లాల్, సెక్రెటరీ శ్యామ్ సుందర్, సెక్రటరీ కోటేశ్వర్, జాయింట్ సెక్రటరీ కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవో పై దాడికి నిరసన మండలం అధికారులు



ఖానాపూర్ మర్చి 18, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని మండలం ప్రజా పరిషత్ అధికారులు, కార్యదర్శిలు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా, కోడేరులో ఎంపీవో పై ఎంపీపీ దాడిని నిరసిస్తూ ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలొ ఎంపిడిఓ మరియు ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగులు మరియు పంచాయతి కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలు ధరించి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలొ ఎంపీడీఓ ఈగాల భారతి,ఎంపీవో రవి, సూపర డెంట్ వెంకటేశ్వర్లు,కార్యదర్శులు యుగంధర్,అబేదా, సుప్రజ వరు ణ్, హుస్సేన్, సురేష్, హైమ, అనిత, దివ్య,తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యం

### పేరుకుపోయిన టాక్స్

### ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన అధికారులు

### రాయితీ ప్రకటనతో వసూల్ పై ఆశలు

### డప్పులు కొడుతూ ముక్కు పిండి మూడు చెరువుల నీళ్ల తాగించైన పన్నులు వసూలు చేయడమే లక్ష్యం

తొర్రూర్ మార్చ్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని, మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. సోమవారం





తోరూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని డప్పులతో వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నాం.కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు. అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి,. హెల్త్ అసిస్టెంట్. రాజు. వార్డ్ ఆఫీసర్లు దేవేందర్. పట్టాభి. నవీన్. ఉపేంద్ర. బిల్ కలెక్టర్లు శంకర్. యాకయ్య. సిబ్బంది మురళి. చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా సహచర మిత్రులు

### 38,000 ఆర్థిక సాయంగా స్నేహితుని, కుటుంబానికి అందజేత

బయ్యారం మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన, ధారా రాజకుమార్ ,అకాలంగా మృతి చెందాడని,విషయం తెలుసుకున్న 2000-2001 సంవత్సరం సహచర మిత్రులు, తమ ఆత్మీయ మిత్రుడ్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దారా రాజ్ కుమార్ తరగతి గదిలో చాలా చురుగ్గా ఉండేవాడని, తెలివైన విద్యార్థిగా మంచి గుర్తింపు పొందాడని అలాంటి వ్యక్తి అకాలంగా,మరణించడం అనే విషయం తెలియడం చాలా బాధాకరమైన విషయమని వారు అన్నారు.. అనంతరం. ధారా రాజ్ కుమార్ కుటుంబ ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న 2000 -2001 పదవ తరగతి మిత్రులు విరాళాలు సేకరించి 38,000 రూపాయలను ఒక క్వింటా బియ్యాన్ని వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా కొంతమంది మిత్రులు మాట్లాడుతూ,భవిష్యత్తులో రాజకుమార్ కుటుంబానికి లేదా వారి పిల్లల చదువులకు మరియు ఆరోగ్యాలకి సంబంధించిన ,విషయంలో అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు, అందిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ మిత్రులు రవీందర్ నాయక్, సతీష్, కె. వీరన్న, కృష్ణ, రవి రాజ్, రవి చందు, సుదర్శన్,



సుధాకర్, ఐలయ్య, శివ కుమార్ అశోక్, నరేష్, కమల్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నిరంతర సేవలు అందించినందుకు ఇండియా ఎక్సెన్స్ అవార్డు

### తాజ్ హోటల్లో ప్రముఖ బాలీవుడ్ నటి అమృత రావు చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్,టౌన్,మార్చి18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు రాష్ట్రవ్యాప్తంగా నిరంతర సేవలు గత 30 సంవత్సరాలుగా విద్యా, వైద్యం, ఆరోగ్యం మరియు స్వావలంబన తదితర అంశాలపై నిరంతర సేవలు అందిస్తున్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు ప్రతిష్టాత్మక సంస్థ బ్లింగ్ వింగ్ వారిచే 2024 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అందించే ఇండియా ఎక్సెన్సీ అవార్డు-2024 ను ఆదివారం నాడు బెంగళూరు ఎయిర్ పోర్టు వద్దగల తాజ్ హోటల్లో ప్రముఖ బాలీవుడ్ నటి అమృతారావు చేతుల మీదుగా అందుకున్నారు. దేశవ్యాప్తంగా పలు రంగాలలో నిరంతర సేవలందిస్తున్న వారికి అందించే ఇండియా ఎక్సెన్సీ అవార్డును తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశోక్ ఒక్కరే అందుకోవడం సంతోషదాయకమని డాక్టర్లు, బీసీ సంఘం నాయకులు, మిత్రులు, కుల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



# జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలాను పరిశీలించిన ములుగు డిఎస్పి రవీందర్

## స్థానిక సీఐ ఎస్ఐల ద్వారా నిరంతర పర్యవేక్షణ

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 18 (మేజర్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైన నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాలతో ములుగు పట్టణం, మల్లంపల్లి, జాకారం, వెంకటాపూర్,






బండారుపల్లి లో గల పరీక్ష కేంద్రాలను ములుగు డిఎస్పి రవీందర్ పరిశీలించి అధికారులకు సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పరీక్షల పర్యవేక్షణ అధికారికి, పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు నిర్దిష్టమైన సూచనలు ఇవ్వడం జరిగినది. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరిగినది. ఎటువంటి వారైనా ఏ హోదాలో గల వారైనా వారి వద్ద ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని, దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు, సిబ్బందికి తెలియజేశారు.

# రజక సంఘం కార్పొరేషన్ నితిరిగి పునరుద్ధరించాలి

## రజక సంఘం మండల అధ్యక్షులు ఉప్పలయ్య



నెల్లికుదురు మార్చి 18 మేజర్ న్యూస్(సూర్య) : గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి రజక సంఘం కార్పొరేషన్ నితిరిగి పునరుద్ధరించాలని రజక సంఘం మండల అధ్యక్షులు వరి పెల్లి ఉప్పలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోరజక సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోరజక సంఘం మండల అధ్యక్షులువరిపెల్లి ఉప్పలయ్యపాల్గొని మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు రజక సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఉండేదని దానిని గత టిఆర్ఎస్ ప్రభుత్వంకార్పొరేషన్ తొలగించిందని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం1000 కోట్లతోరజక సంఘ కార్పోరేషన్ పునరుద్ధరించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని37 సంస్థల కార్పొరేషన్లను విడుదల చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణగారిన వర్గాల కులాలనుదృష్టిలో ఉంచుకొనిరజక సంఘ కార్పోరేషన్ పునరుద్ధరించాలనికోరారుఈ కార్యక్రమంలోజిల్లా నాయకులువరిపల్లి వెంకన్న, మండల అధ్యక్షులురత్నాపురం వీరభద్రం,మండల నాయకులువరిపెల్లిశ్రీను,భూతరాజు శ్రీనివాస్, వరిపల్లి వెంకటేష్,మురళితదితరులు ఉన్నారు.

# ప్రతి వాహనాన్ని ముమ్మరంగాతనిఖీ చేయాలి: డిఎస్పి సురేష్



నెల్లికుదురు మార్చి 18 మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికల కోడ్ వెలువడిన నేపథ్యంలో ఏర్పాటుచేసినచెక్ పోస్ట్ ల ద్వారా ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనకి చేయాలనిడి.ఎస్.పి సురేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోక్రాస్ రోడ్ వద్దఏర్పాటుచేసినచెక్ పోస్ట్ ని డీఎస్పీ సురేష్ తనకి నిర్వహించారు.అనంతరం డిఎస్పి మాట్లాడుతూప్రతి వాహనాన్ని నమోదు చేసుకోవాలని,అనుమానస్పదంగా డబ్బులు బంగారం విలువైన వస్తువులతోప్రయాణం చేస్తున్నవారు తగిన రసీదులుచూయించాలని రసీదులు లేని వాటినిపోలీసుల అదుపులోకి తీసుకోవాలని అన్నారు.ఆయన వెంట ఎస్సై క్రాంతి కిరణ్,తహసిల్దార్ కొడిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,ఎం పి ఓ బండారి పార్థసారథి,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.



## ప్రత్యేక అలంకరణలో

# శ్రీ సిద్దేశ్వరుడు...!

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. సోమవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రిలు శ్రీసిద్దేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలను చేపట్టారు. అనంతరం భక్తులు శ్రీ సిద్దేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

# పదవతరగతి పరీక్షలు ప్రశాంతం



ఖానాపూర్ మర్చి 18, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలలో ఎటువంటి ఆంతర్యాలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖానాపూర్, బుధరావుపేట మోడల్ స్కూల్, మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల రెండు సెంటర్ల లో మొత్తం 269 విద్యార్థులకు గాను పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి రత్నమాల తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎక్కడ అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు వారు తెలిపారు.



# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోచెక్ పోస్ట్ల ఏర్పాటు ముమ్మర తనిఖీ



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 18 (మేజర్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పలు తనిఖీ కేంద్రాలను డిఎస్పి రవీందర్ సోమవారం పరిశీలించి తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నియమావల్లిని అనుసరించి రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ డా.శబరీష్ జిల్లాలో గల పలు రహదారుల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్ జిల్లా ఎస్పి ఆదేశాలతో సోమవారం పలు చెక్ పోస్ట్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు.

# దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని గురి జాలలో మర్ద సతీష్ గౌడ్ తండ్రి కీ.శే. సాంబయ్య గౌడ్ దశ దిన కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు పాల్గొన్నారు. సోమవారం కీశే. సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, మండలం అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, మర్ద రవి గౌడ్,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి మేరుగు గంగాధర్ గౌడ్, కత్తి మల్లయ్య గౌడ్, మచ్చిక లష్మినారాయణ గౌడ్,రంగు వెంకటేష్ గౌడ్,గోడిశాల అశోక్ గౌడ్, పెరుమాండ్ల ప్రశాంత్ గౌడ్,గోడిశాల సంపత్ గౌడ్, జనగాం నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

# ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహించాలి



### జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలను పాటించాలి

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 18 (మేజర్ న్యూస్): పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రాతో కలసి ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, వీఎస్టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎలక్షన్ కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్ కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధివిధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్



18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని , కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా కుల, మత ,వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం కోసం జిల్లాలో ఎంసిసి సర్వేలెన్సు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని వచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు, రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని కలెక్టర్ ఆన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు నేరుగా సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిశీలించి అప్డేట్ చేయాలని అన్నారు. సెక్టర్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీఓపై జరిగిన దాడి హేయమైన చర్య

### ఎంపీడీవో అడ్డూరి బాపు



కాటారం, మార్చ్ 18, మేజర్ సూర్య న్యూస్: నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల ఎంపీఓ పై జరిగిన దాడి హేయమైన చర్య అని కాటారం మండల ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. ఎంపీఓపై జరిగిన దాడి నిరసిస్తూ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో తోటి ఉద్యోగులు సిబ్బందితో నల్ల బ్యాడ్జీలు ధరించి కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించే అధికారుల పట్ల ఇలాంటి దాడులు సరికాని మండిపడ్డారు. ఈ దాడిని ప్రభుత్వం సీరియస్గా తీసుకొని మరో మారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. దాడి చేసిన ఎంపీపీ చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అర్ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక వ్యయ ప్రాంతాలను గుర్తించాలి



### జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య సిపి అంబర్ కిషోర్ ఝా తో కలసి ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీలో సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య)సమస్యాత్మక వ్యయ ప్రాంతాలను గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఆమె సిపి అంబర్ కిషోర్ ఝా తో కలసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక వ్యయప్రాంతాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని మద్యం, గంజాయి, నార్కోటిక్స్ రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, నార్కోటిక్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఏడు అంశాల ప్రాతిపదికన క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలలో గుర్తించిన సమస్యాత్మక వ్యయ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ ఉంచి డబ్బు మద్యం ఇతర పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రధానమైన టీంలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనది అన్నారు.ఈ సమావేశంలో జి డబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో కృష్ణవేణి , ఇంటెలిజెన్స్ డి ఎస్పీ సత్యనారాయణ, నార్కోటిక్స్ ఎస్పీ సైదులు, ఐటి శాఖ నోడల్ అధికారి మహేందర్ బాబు, ఎస్ట్రజ్. కమిషనర్ నాగేంద్రరావు, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిబిసిడివో పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి



కాటారం, మార్చ్ 18: మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో పరీక్షలు జరుగుతున్న విధానం, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పరీక్ష నియమాల ప్రకారం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, అనవసరంగా ఇద్దరు అంతకన్నా ఎక్కువ పరీక్ష కేంద్రం చుట్టుపక్కల గుమ్మిగుడ కూడదని అనుమానాస్పదంగా కనిపించిన పరీక్ష నియమావళి కి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. అనధికార వ్యక్తులకు పరీక్ష కేంద్రాల్లోనికి ప్రవేశం లేదని వీటినీ పర్యవేక్షించడానికి ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీస్ సిబ్బంది నియమించామని తెలిపారు. డీఎస్పీ వెంట ఎస్త్సు అభినవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

### మహబూబాబాద్ ఎంపీ బరిలో డాక్టర్ బోడ అనిల్ కుమార్




నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ ఎంపీలుగా గెలిపించిన వారు కనీసం పార్లమెంట్ లో స్థానిక సమస్యలపై పోరాటం చేయలేదని డాక్టర్ బోడ అనిల్ కుమార్ అన్నారు. ఒక డాక్టర్ గా, ఒక గిరిజన బిడ్డగా ప్రజల కష్టనష్టాలు తెలిసినవాడినని కనుక మహబూబాబాద్ ఎం పీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో ప్రజల గొంతుకగా పార్లమెంటులో పోరాడుతానని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ఒక యువకుడిగా పార్లమెంట్లో కొట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని అనిల్ కుమార్ కోరారు.



## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య): పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకు న్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఒ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహారిజె గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట డీఈ ఓ వాసంతి,చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.



## పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, రూరల్, మార్చి18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణం భవానినగర్, ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రభుత్వ గరల్స్ హై స్కూల్లో పదవ తరగతి



వార్షిక పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుండి జిల్లాలో (49) సెంటర్లలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా (8191) విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించి, పరీక్షా కేంద్రాల వద్ద (144) సెక్షన్ విధించడం జరిగిందని అన్నారు.పరీక్షల ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరియైన భద్రత మధ్య ఎస్కార్టుతో తరలించాలని చీఫ్ సూపర్డెంట్, పోలీస్ సిబ్బంది, సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు.ఈ పరీక్షా కేంద్రాల తనిఖీలలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,ప్రిన్సిపల్ఏ.వెంకటేశ్వరరావు, కిరణ్ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల చట్టలను రక్షించుకోవాలి

**- తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్**

**కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు)**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు**



మరిపెడ,మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య):భవన నిర్మాణ కార్మికుల సమగ్ర చట్టాలను రక్షించుకోవడానికి భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు అన్నారు.సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వం గూరి రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం తీసుకొచ్చిందని దానిని అమలు చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. అంతేగాక నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని చూస్తుందని ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య అన్నారు. దీన్ని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.భవన నిర్మాణ రంగంలో రోజు రోజుకు పని దినాలు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుక, ఇసుక సిమెంటు పెయింట్ తదితర ముడి సరుకుల ధరలు నియం త్రించకుండా ప్రభుత్వాలు విపరీతంగా పెంచేయన్నారు. నిర్మాణరంగంలో యాంత్రికరణ పద్ధతులు రావడంతో కార్మికులకు పని దినాలు తగ్గిపోయి ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు మోటర్ వాహనాలను కొనుగోలు ఇస్తామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినప్పటికీ తన హామీ అమలు చేయకుండా పెండింగ్ లో పెట్టిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అంతేగాక వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కార్మిక బోర్డు వ్యవహారాల్లో బ్రోకర్లకు అనుమతిస్తున్నారని కార్మిక సంఘాల ప్రతినిధులతో బోర్డు కమిటీ ఉండాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు భవిష్యత్తులో జరిగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్మికులు సంఘటితంగా పోరాటాల్లోకి రావాలని,కార్మిక హక్కుల కోసం సమస్యల పరిష్కారానికి పోరాటాలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న,భవన్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు బండ వీరస్వామి, భూషిప్పక ముత్తయ్య, పసుపులేటి యాదగిరి ,ఎల్లయ్య ,భిక్షం, ఎడెల్లి శ్రీనివాస్, పోలేపాక వెంకన్న,వెంకన్న,జినక సైదులు కామిడ్ల వెంకన్న ,బెల్లం పాపయ్య, బిక్కు ,రాములు, కొండ వెంకన్న,ఇస్తారి,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

# అధికారులు బాధ్యతతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య)పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో బాధ్యతతో పని చేయాలని 15 -వరంగల్ ఎస్సి పార్ల మెంట్ రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హన్మకొండ, జనగామ, భూపాలపల్లి, జిల్లా ఎన్నికల అధికారులు/కలెక్టర్లు సిక్తా పట్నా యక్, షేక్ రిజ్వాన్ బాషా, భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కుమార్, డిసిపి లతో కలసి వరంగల్-15 ఎస్సి పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ ఘ న్పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట్, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఏఆర్ ఓలు,ఉప ఎన్నికల జిల్లా అధికారులు, జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయా అసంబ్లీ సెగ్మెంట్లలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు.ఏ ఆర్ ఓ లు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, కే శ్రీనివాస్ డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, రాధిక గుప్తా, వై వి గణేష్, ఉప ఎన్నికల అధికారులు పీయూష్ కుమార్, సంధ్యారాణి, రాధిక గుప్తా, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... వరంగల్ పార్లమెంట్ నియోజవర్గం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణకు పరిష్ఠ ఏర్పాట్లు చేయాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో నవీకరించిన బిఎల్ ఓవివరాలు, ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా జిల్లా తల నిర్వహణ ప్రణాళిక, క్లిష్టమైన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలైన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వి వి టి, అకౌంట్ టీమ్స్, సెక్టార్ ఆఫీసర్ల నియామకం, ఎంసీఎంసి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల సిబ్బందికి శిక్షణ, 4 జిల్లాల ధరల పట్టికలో రేట్లు ఒకే రకంగా ఉండాలని, నోడల్ అధికారుల నియామకం, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఓటింగ్ శాతం పెంచుటకు కార్యక్రమాలలో భాగంగా క్యాంపస్ అంబాసిడర్లు, స్పెషల్ పోలింగ్ కేంద్రాలు, ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్లు, ఓటర్స్ అవేర్నెస్ ఫోరంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతుల కల్పన, ఎన్నికల విధులు నిర్వహణ, సామగ్రి పంపిణీ కు వాహనాల సమకూర్చన, సెక్టార్ రూట్ మ్యాప్ ల సంసిద్ధత తదితర అంశాలపై ఈ సందర్భంగా కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం 1899 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 419 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రోజువారీ నివేదికలను ఏలాంటి తప్పులు దొర్లకుండా సకాలంలో పంపాలని సూచించారు.

**నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ..**

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలోవిజయవంతంగా నిర్వహించుటకు సమష్టిగా కృషి చేయాలి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరింత సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. వచ్చే 90 రోజులు అధికారులందరూ ఎన్నికల సంఘం పరిధిలో ఉంటారని, అధికారులతో ప్రతిభ ఉందని, ప్రతి అంశాన్ని అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో సమన్వయంతో పని చేయడం వల్ల విజయవంతంగా పూర్తి చేశామని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏఆర్ ఓలు ఏసీపీలో సమన్వయంతో నివేదికలు అందించాలన్నారు. కౌంటింగ్ సెంటర్లు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేస్తూ,ఉల్లంఘన జరగకుండా చూడాలన్నారు. నేటి నుండే ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాలు , చెక్ పోస్ట్ లు పనిచేయాలన్నారు.

**భూపాల్పల్లి జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా మాట్లాడుతూ...**

ఈసిఐ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే పూర్తవుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా అధిక భద్రత సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ...**

ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా రోజువారీ నివేదికలు తప్పనిసరిగా అందిచాలన్నారు. .పోస్టల్ బ్యాలెట్ కై అధికారులకు విధులు కేటాయించామని, విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించుకోవలసి ఉందన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..**

ఎన్నికల వేళ ఓటర్లను ప్రోలోభాలకు గురి చేసేందుకు డబ్బు మద్యం ఇతర సామాగ్రి పంచకుండా అక్రమ రవాణా జరగకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు చేపట్టిన ఎన్నికల నిర్వహణ ప్రణాళిక గురించి ఆయా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో డిసిపిలు ఎం ఏ బారి, రవీందర్, సీతారాం, ఏసీపీ లు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, తహిసిల్దారులు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి



### జిల్లా ఉప ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 మెజర్ న్యూస్ (సూర్య)ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలని జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి బ్యాంక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియామవళిని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగదు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా,అదే విధంగా నెలలో 10 లక్షలు పైబడి నగదు డ్రా చేసిన గానీ లేదా ట్రాన్స్ఫర్ చేసిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజు ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు.ఆన్ లైన్ లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు.అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురి చేయుటకు గాను ఒకే అక్కౌంట్ తో వివిధ అక్కౌంట్లకు యు.పి.ఐ. ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్ ల ద్వారా డబ్బులు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపించాలని బ్యాంకర్లను ఆదేశించారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ



చేయాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అధికారులు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వ్యవహరించాలని , ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రాం రెడ్డి, జిల్లా లీడ్ బాంక్ మేనేజర్ హావేలి రాజు, ఎస్బిఐ, సిబిఐ, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, లీడ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఇండియన్ తదితర బ్యాంకుల చీఫ్ మేనేజర్లు, ఎంజీఎం లు, బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం మార్చి 18. మేజర్ న్యూస్ సూర్య : వేసవిలో గ్రామీణ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మంచినీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో ఏటూరు నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకో వాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, ఇల్లు శుభ్రం చేసుకునెందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని, వీటికి ముడి నీటిని వాడాలని కోరారు. లీకేజీలు ఉన్న చోట వెంటనే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటితో పాటు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్ ద్వారా నీటి ని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లేశం , డిప్యూటీ సీఈఓ రమాదేవి , డి ఈ నాగేశ్వర్ రావు, తహసిల్దార్, ఎంపిడిఓ , ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన జంగా



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జంగా రాఘవరెడ్డి సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని హన్మకొండలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి



## మోడీ పాలనతోనే ప్రపంచం భారత్ వైపు చూస్తుంది

### బిజెపి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ రాణా

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): బీజేపీ తోనే దేశాభివృద్ధి సాధ్యమని,మోడీ పాలనతోనే ప్రపంచం భారత్ వైపు చూస్తుందని బిజెపి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలన్న దిశగా అడుగులు వేస్తూ బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఘంటా రవికుమార్ సూచనల మేరకు ప్రతి బూతులో 10మందిని పార్టీలో చేర్చాలనే కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని రెండో వార్డు లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నలభై కుటుంబాలు భారతీయ జనతా పార్టీ లో చేరాయి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి హాజరై వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన అనంతరం మాట్లాడుతూ భారత్ను అభివృద్ధి చెందుతున్న దేశం కాదు, అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకునే స్థాయికి ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చారని, ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి మోడీ సర్కార్ అందిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధితులు చేపట్టిన తర్వాత మతసామరస్యం పెరిగిందని, విదేశాల్లో గుర్తింపు వచ్చిందని అన్నారు.ఇప్పుడు భారతీయ జనతా పార్టీ సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విస్వాస్ నినాదంతోనడుస్తుందని,భారతదేశాన్ని విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలబెట్టేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కుటుంబ పాలకులు తమ మనుగడను కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతిదీ ప్రజలకు లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతో ప్రజలందరికీ కోటికి పైగా జన్ ధన్ ఖాతాలను తెరిపించిన ఘనత మోదీ గారిది అన్నారు, ఈరోజు ప్రతి పల్లెలో, పట్టణాల్లో సిమెంట్ రోడ్ల నుండి, స్ట్రీట్ లైట్స్ వరకు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే వేయించరని గుర్తు చేశారు, రైతులకు సబ్సిడీ కింద యూరియా, సాంకేతిక



వ్యవసాయ పరికరాలను అందించారని అన్నారు. రామ మందిరం, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 వంటివి చట్టాలను ధైర్యంగా అమలు పరిచిన ఘనత మోడీ దని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోదీ₹ కి కా నుక ఇవ్వాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బుర్ర చందర్ రావు, గాడుదుల కుమార్, గదేగొని శ్రీనివాస్, పైసా ప్రశాంత్, సలేంద్ర రాజు, జుర్రు పెద్దరాజు, ఏషబోయిన రాజేశ్, ఆకుల చందు, కళ్యాణ్, గదేగొని రాజు, ముసుగు కుమార్, జుర్రు కుమార్, ఎంకన్న, వీరన్న, చెరలు, సారయ్య, సాంబయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు మహబూబాబాద్ పార్లమెంటుకు కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేసు శ్రీనివాస్ గారు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, పట్టణ ఇంచార్జ్ గుడిపుడి రాధాకృష్ణ , శ్రీరంగం సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజు, రామ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సిఎం అల్పాహారం పథకాన్ని కొనసాగించాలి

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

### డిబిఎఫ్ ఆద్వర్యంలో డిఈవో కు వినతిపత్రం అందజేత

హనుమకొండ టౌన్, మార్చి 18, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం ఎన్నికల ముందు అమలులోకి తెచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సిఎం అల్పాహారం పథకాన్ని తిరిగి కొనసాగించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం డిబిఎఫ్ ఆద్వర్యంలో సిఎం అల్పాహారం పథకాన్ని కొనసాగించాలని హనుమ కొండ జిల్లా డిఈవో అబ్దుల్ హై కి వినతిపత్రం అందజే శారు.ఈ సంద ర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడు తూ గత ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికలు లేకుండా పైలట్ ప్రాజెక్టు గా మండలానికి ఒక పాఠశాల చొప్పున హడవిడిగా అల్పాహారం పథకాన్ని ప్రవేశ పెట్టిందని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలు ఉదయం పూట ఎమి తిని రాక పోవడం మూలంగా చాల పాఠశాలలో ప్రార్థన సమయంలో సొమ్మసిల్లి పోతున్నారని,ఉదయం ప్రార్థన అనంతరం పేద పిల్లల ఆకలి తిర్చే రాగి జావను క్రమం తప్పకుండా వెంటనే అందించాలని,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందేవిధంగా చూడాలన్నారు. మద్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలను సకాలంలో చెల్లించక పోవడంతో మహిళలు అప్పుల మీద అప్పులు చేస్తూ పిల్లలకు భోజనం అందిస్తున్నారని అన్నారు.భోజన కార్మికులకు చెల్లించవల్సిన కొడిగుడ్ల తదితర పెండింగ్ బిల్లుల వేతనాలను చెల్లించాలని కొరారు .ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు అయిలయ్య, సుధాకర్,ప్రసాద్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంట నివారణ టీకాలు వేయించాలి: డాక్టర్ శ్రీదేవి



కాటారం, మార్చ్ 18, మేజర్ సూర్య న్యూస్: పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డిస్టిక్ వెటర్నరీ అనిమల్ హస్బెండ్ ఆఫీసర్ డాక్టర్ బి శ్రీదేవి తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం అమలులో భాగంగా మండలంలోని గారే పల్లి, ఆదివారం పేట, దేవరం పల్లి, గ్రామాలలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ పశువుల నోరు, కాలి గిట్టల మధ్య పుండ్లు రావడం, 104 జ్వరం ఉండడం గాలికుంటు వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని చెప్పారు. అందుకే వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం చేయించుకోవడం కంటే ముందుగానే నివారణ టీకాలు వేయించాలని కోరారు. గారే పల్లి లో 107 పశువులకు, ఆదివారం పేటలో 69, దేవరంపల్లిలో 55 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె అభిషేక్, డాక్టర్ జి రాకేష్ శర్మ, వెటర్నరీ అసిస్టెంట్ రాజశేఖర్, గోపాలమిత్ర శ్రీనివాస్, నజీమా, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలైన జాజిరి సందడి...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రతి ఏడాది హోలీ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే జాజిరి సందడి గ్రామాల్లో మొదలైంది. హోలీ పర్వదిన వేడుకలకు తొమ్మిది రోజుల ముందే ఆడే జాజిరి ఆటను శనివారం రాత్రి నుండే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని యువకులు, యువతులు, చిన్నారులు జాజిరి, కొడ ఆటలను ఆడుతున్నారు. దీంతో గ్రామాల్లో జాజిరి ఆటల సందడి కనిపిస్తుంది. చివరి తొమ్మిదవ రోజు అయిన ఈనెల 24న ఆదివారం ఉదయం గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో జాజిరి కోలలను దహనం చేయనున్నారు. మరుసటి రోజు 25న సోమవారం హోలీ వేడుకలను నిర్వహించుకోనున్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పీచర నాయకులు



వేలేరు. మార్చి 18 సూర్య న్యూస్: మండలం పీచర గ్రామానికి చెందిన బత్తిని వెంకన్న ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న గ్రామ నాయకులు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 7000/-ఆర్థిక సహాయం అందజేశారు. వారిలో మాజీ సర్పంచ్ మ్యాక రవీందర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంతపురి రాజు, కొలిపాక వెంకటేష్, జల్తారీ శ్రీనివాస్, కారోబార్ నోముల రమేష్,సోన్నయిల రాజు, ప్రసాద్ తదితరులు ఉన్నారు

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



భూపాలపల్లి టౌన్ మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పర్వతగిరి (మార్చి 18 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం పర్వతగిరి పెరకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసిన సభ్యులు గతంలో ఇన్ని సంవత్సరాలు పాలించిన ముఖ్యమంత్రులు ఎవరు కానీ పెరక కులాన్ని కార్పొరేట్ చేయలేదు చేసిన సందర్భంగా పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షుడు నరేడ్ల సమ్మె చింతకుంట్ల మల్లికార్జున్ మండల రవి కంఠం సుధాకర్ సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి

### గని మేనేజర్ కు వినతి



గణపురం మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని బస్వరాజుపల్లి లోని సింగరేణి కేటీకే 8 ఇంక్లైన్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ భాను ప్రసాద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు.. క్యాడర్ స్కీం ప్రమోషన్ పాలసీ, డిప్లమా నాన్ డిప్లమా అనే విభేదాలు లేకుండా అందరికీ సమానంగా ప్రమోషన్ల ప్రక్రియ కల్పించాలని వారు తెలిపారు. అదేవిధంగా మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ కు అందజేసిన వినతిలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాప్ నాయకులు సుదర్శన్, కృష్ణమూర్తి ,సదయ్య, నరేందర్, రాజబాబు, శ్రీనివాస్ ,బాబు పాల్గొన్నారు.

# ఓసి టు భూ నిర్వాసితుల ఆందోళన



### నష్టపరిహారం చెల్లించాలని రోడ్డుపై రైతుల బైటాయింపు



భూపాలపల్లి రూరల్ మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య:సింగరేణి ఓసి 2 గని కోసం భూములు కోల్పోయిన తమకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం సమీపంలోని ఫకీర్ గడ్డ, ఆకుదారి వాడా గ్రామాల రైతులు ఓసి2 – 1ఇంక్లైన్ రోడ్డుపై బైఠాయించి సోమవారం ఆందోళనకు దిగారు దాంతో రోడ్డుపై బొగ్గు లారీలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం ఓసి 2 కోసం తమ భూములు స్వాధీనం చేసుకుందని అప్పటినుంచి ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని, ఓసి గని నుంచి వచ్చే దుమ్ము ధూళి ద్వారా ఎంతోమంది తమ కుటుంబ సభ్యులు రోగాల పాలవుతూ మరణిస్తున్నారని,ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి తమను సురక్షిత ప్రాంతానికి తరలించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఓసి 2 గనిని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కాగా విషయం తెలుసుకున్న సింగరేణి జిఎం బళ్లారి శ్రీనివాస్ మీడియా సమక్షంలో ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు మార్చి 25 తేదీ లోపు సింగరేణి చైర్మన్ ను కల్పించి మాట్లాడిస్తానని హామీ ఇవ్వగా.. ఒకవేళ 25 తేదీ లోపు తమకు న్యాయం జరగకుంటే ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్ర రమేష్ గౌడ్, బుర్ర రాజయ్య, సెగ్గం శంకర్, ఎస్ కే యాకూబ్, కోల రాయమల్లు, బుర్ర మనోజ్, విస్లావత్ హాతిరాం నాయక్, ఇస్లావత్ సమ్మయ్య, భీమనపల్లి మహేందర్, బుర్ర అనిల్, సెగ్గం ఎల్లారం, బుక్క రవి, దాస్యం రవికుమార్, కంచర్ల బాలయ్య, రాజేందర్ నాయక్, విస్లావత్ సమ్మయ్య, విస్లావత్ బాలు నాయక్, గుర్రం కిష్టయ్య, కెక్కర్ల మధున, మేడిపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం



### ఏ బీ ఎస్ ఏఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్

హనుమకొండ టౌన్, మార్చి18, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం 37 మందికి నామినేట్ పదవులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన సామజిక వర్గానికి మాత్రమే నామినేటెడ్ పదవుల్లో పెద్ద పీటా వేశారని మండిపడ్డారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం చేస్తామని అధికారమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి న్యాయం చేయాలి అని కోరారు.. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గుర్తించి సముచిత స్థానం కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారులకు వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఏ బీ ఎస్ ఏఫ్ కె యు అధ్యక్షుడు మచ్చ పవన్, కళ్యాణ్, పృథ్వీ రాజ్, వివేక్, సునీల్, వెంకటేష్ సాయి కిరణ్, శ్రీకాంత్ శేఖర్, సురేష్, కిరణ్ పాల్గొన్నారు.